# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 01 నవంబర్, 2019.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,

వెలగపూడి.

ప్రచురణార్థం: సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఇసుక కొరత వలన ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు తక్షణమే రూ.10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్రంలో ఇసుక కొరత వలన గత 5 నెలలుగా ఉపాధిలేక భవన నిర్మాణ రంగానికి చెందిన సుమారు 30 లక్షల మంది కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. ఇసుక మాఫియాను రూపుమాపడానికి నూతన పాలసీ తీసుకొస్తామన్న ప్రభుత్వం మే నుండి సెప్టెంబర్ వరకు ఇసుక సరఫరాని పూర్తిగా నిలిపివేసింది. సెప్టెంబర్‌లో ప్రకటించిన నూతన పాలసీ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్‌ల్లో కూడా తీవ్ర అవకతవకల వలన ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. రాష్ట్రంలో 250 పైగా ఇసుక రీచ్‌లు ఉంటే ప్రస్తుతం సుమారు 60 మాత్రమే ఇసుక తీస్తున్నారని ప్రభుత్వమే ప్రకటించింది. పర్యవసానంగా ఇసుక కొరత వెన్నాడుతుంది.

పై కారణాల వల్ల ఇసుక సరఫరా లేకపోవడం ఫలితంగా నిర్మాణ రంగంతో సంబంధం ఉన్న లక్షలాది మంది కార్మికులకు పనులు లేవు. ఆర్థిక సమస్యలు వెన్నాడుతున్నాయి. ఆకలితో బాధపడుతున్నారు. కొందరు ఎన్నడూలేని విధంగా ఆత్మహత్యలకు సైతం పాల్పడటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది.

ఈ దిగువ చర్యల ద్వారా భవన నిర్మాణ కార్మికుల్ని ఆదుకోవాలని, ఇసుక సరఫరా నిరాటంకంగా సాగించాలని కోరుతున్నాము.

**(1)** 5 నెలలుగా ఉపాధి కోల్పోయిన భవన నిర్మాణ కార్మికులకు రూ.10వేలు పరిహారం ఇవ్వాలి.

**(2)** ఆర్థిక బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నిర్మాణరంగ కార్మిక కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి. వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి, సొంత ఇల్లు ప్రభుత్వం కల్పించాలి.

**(3)** రాష్ట్రంలో పర్యావరణానికి ఇబ్బందులు లేని అన్ని రీచ్‌ల నుండి ఇసుక సరఫరా చేయాలి.

**(4)** అవినీతికి అవకాశం లేకుండా విజిలెన్స్ కమిటీలనేర్పర్చాలి. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**(5)** ప్రజాప్రతినిధులెవ్వరూ ఇసుక సరఫరాలో జోక్యం లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటేనే మాఫియాకు తావు లేకుండా ఉంటుంది.

పై అంశాల్ని పరిశీలించి నిర్మాణరంగ కార్మికులకు న్యాయం చేయాలని, ఇసుక సరఫరా పూర్తి స్థాయిలో చేపట్టాలని, అవినీతిని అరికట్టాలని కోరుతున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి